క్లుప్తంగా

మన్నూరు సీఐగా రమణ



రాజంపేట : రాజంపేట పరిధిలోని మన్నూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బీవీ రమణ నియమితులయ్యారు. ఆయన శనివారం సర్కిల్ ఆఫీసులో బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ శాఖపరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తానన్నారు.

చిన్నమండెం ఎస్ఐగా సుధాకర్



చిన్నమండెం : మండల ఎస్ఐగా వి.సుధాకర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. చిట్వేలిలో పని చేస్తున్న ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

ఉపాధ్యాయులకు బోధనపై మెలకువలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మానిటరింగ్ అధికారి షమీఉల్లా

సుండుపల్లె : మండల పరిధిలోని కాంప్లెక్స్ పాఠశాల సముదాయంలో జరుగుతున్న సమావేశాలలో అన్నమయ్య జిల్లా మానిటరింగ్ అధికారి షమీఉల్లా పాల్గొన్నారు. శనివారం సుండుపల్లె, తిమ్మసముద్రం, జీకె రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన బోధనలో మెలకువలు, గుణాత్మక విద్య, విద్యార్థులకు విద్యను అందించే విధి విధానాల గురించి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వెంకటేష్ నాయక్, రవీంద్ర నాయక్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రీసోర్స్ పర్సన్‌లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి

రామాపురం : ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చట్టరీత్యా తీసుకుంటామని మండల ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. ఇసుక అవసరమైన ప్రజలు ముందుగా సంబంధిత అధికారుల నుంచి అనుమతులు పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ శర్మ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : అనంతరాజుపేట వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కొరముట్ల నరసింహులు మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శనివారం బీపీ రాచపల్లి దళితవాడ గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేంద్రవర్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వితరణ



అంగన్‌వాడీ టీచర్‌కు టేబుల్, కుర్చీలను అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

రాయచోటి అర్బన్ : పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీ అంగన్‌వాడీ కేంద్రానికి శనివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో టేబుల్, కుర్చీల వితరణ కార్యక్రమం జరిగింది. క్లబ్ సభ్యురాలు విజయకుమారి ఆర్థిక సౌజన్యంతో కొనుగోలు చేసిన టేబుల్, కుర్చీలను క్లబ్ సభ్యులు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు శివారెడ్డి, జీఎంటీ కో–ఆర్డినేటర్ పియస్ హరినాథరెడ్డి, జోన్ చైర్మన్ మహమ్మద్, రాయచోటి క్లబ్ ఉపాధ్యక్షుడు హరీష్‌చంద్ర, క్లబ్ సభ్యులు పరమేష్, నిస్సార్, వెంకట్రామిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ నాగసుధ, శ్రీదేవి, రెడ్డిరాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు పౌర్ణమి ధ్యానం

రాయచోటి టౌన్ : స్థానిక సాయిబాబా మందిరంలో ఆదివారం పౌర్ణమి ధ్యానం నిర్వహిస్తున్నట్లు రాచవీడు పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ సభ్యులు శనివారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. మొదటి బ్యాచ్ 6 గంటల నుంచి రాత్రి 8 వరకు తరువాత బ్యాచ్‌కు రాత్రి 9–30 నుంచి 12–30 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

మిన్నంటిన వైద్యుల నిరసన



రాయచోటి టౌన్ : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది



రాజంపేట : సబ్‌కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఐఎంఏ నేతలు, సభ్యులు



రైల్వేకోడూరు అర్బన్ : కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

రాయచోటి టౌన్ : కోల్‌కతాలోని ప్రభుత్వాసుపత్రిలో మహిళా వైద్యురాలిపై సాముహిక అత్యాచారం చేసి, హత్య చేసిన కేసులో సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైద్యులు చేపడుతున్న ఆందోళనలు కొనసాగుతున్నాయి. రాజంపేట క్లస్టర్ పరిధిలోని రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో శనివారం వారి నిరసనలు మిన్నంటాయి. రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణం నుంచి డాక్టర్ బయారెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి డాక్టర్లు, డాక్టర్ల సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ మహేశ్వరరాజు, డాక్టర్ రత్నం, డాక్టర్ జీనత్ బేగం, వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు

రాజంపేట : రాజంపేట డివిజన్ వ్యాప్తంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో 24 గంటల పాటు వైద్య సేవలు బంద్ చేశారు. రాజంపేట ప్రభుత్వాసుపత్రులలో వైద్యులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ వైఖోమ్‌నైదియాదేవికి వినతిపత్రం అందజేశారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాలరాజు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చలమయ్య, కార్యదర్శి డాక్టర్ శ్రీహరి, ఐఎంఏ నేతలు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నవీన్, డాక్టర్ విజయలక్ష్మీ, డాక్టర్ కామేశ్వరమ్మ, డాక్టర్ ధనశ్రీ, డాక్టర్ దినేష్‌రెడ్డి, డాక్టర్ జీవీ సుబ్బారెడ్డి, డాక్టర్ సునీల్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ అరవింద్, డాక్టర్ అనురాధ, డాక్టర్ మునిబాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట రూరల్ : స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద అన్ని విభాగాల వైద్యబృందం, సిబ్బంది సూపరింటెండెంట్ వై.నాగేశ్వరరాజు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. గతంలో ఏరియా ఆసుపత్రి వద్దనున్న అవుట్ పోస్టును తిరిగి కొనసాగించాలని వారు కోరారు.

సిద్దవటం : సిద్దవటంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి) వైద్యాధికారులు, సిబ్బంది ఆసుపత్రి వద్ద నిరసన తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్, వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని నిర్మలగిరి కాలనీకి ఎదురుగా ఉన్న శ్రీ వాసవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కడప–చెన్నై ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రదీప్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ నీలిమ, డాక్టర్ శ్రీకాంత్, అసిస్టెంటు ప్రొఫెసర్ జగదీష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలివీడు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బందితో కలిసి మానవహారంగా ఏర్పడి నిరసన ప్రదర్శన చేపట్టారు. వైద్యాధికారిణి డాక్టర్ రాధ మాధవి, వైద్యసిబ్బంది, సీహెచ్‌ఓలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నందలూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు శరత్ కమల్, డాక్టర్ కార్తిక్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. సీహెచ్‌ఓ వెంకటనారాయణ, నాగమణి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి మండలం జాంద్రపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వారికి పాఠశాల హెచ్‌ఎంల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఈఎస్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ కర్ణాటక రాష్ట్ర నాయకుడు అంకన్న, సాఫ్ట్‌వేర్ టీమ్ లీడర్ స్వరూప్ తేజ, హెచ్‌డీఎఫ్‌సీ బ్రాంచ్ సీనియర్ ఎగ్జిక్యూటీవ్ అనీల్, శ్రీనివాసులు, రఫీ, రామాంజనేయులు, అరుణ్ తేజ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు పట్టణం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ బ్రహ్మణీ, ఎన్‌జీఓ సంఘం అధ్యక్షులు ఓబులేశు, డాక్టర్ దేవేంద్రరెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ వెంగల్‌రెడ్డి, సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : మండలంలోని ఏపీఎండీసీ ఆరోగ్య కేంద్రం ముక్కావారిపల్లి, ఓబులవారిపల్లి, వైకోట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు వైద్య సేవలను నిలిపి నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మానవహారం, ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. వైద్యాధికారి గురుమహేష్, వైద్యులు పాల్గొన్నారు. మంగంపేట ఏపీఎండీసీ ఆరోగ్య కేంద్రంలో ఆధ్యా మెడికల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది వైద్యసేవలు విరమించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆధ్యా మెడికల్ సర్వీసెస్ నిర్వాహకులు చిన్నిరెడ్డి, అశోక్‌రెడ్డి, వైద్యాధికారులు రాజశేఖర్, రామాంజనేయులు, శ్యామ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలి : కొత్త బస్టాండ్ సర్కిల్‌లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో వైద్య, ఆరోగ్యశాఖ వారు కొవ్వొత్తుల ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ రాజేశ్వరి, వైద్యాధికారులు అన్సారీ, సల్మా, జయప్రకాష్, హెల్త్ అసిస్టెంట్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐసీడీఎస్ గ్రేడ్–1 సూపర్ వైజర్లు, విశాలాక్షి, సురేఖరాణి, హరీష్, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరు : పెనగలూరు మండల ఆర్ఎంపీలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్యసేవలు 24 గంటలు నిలిపివేయాలనే నిర్ణయానికి మద్దతుగా వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు పెనగలూరు మండల ఆర్ఎంపీల అధ్యక్షులు సురేష్‌బాబు, జాయింట్ సెక్రటరీ పవన్ కుమార్ రాజు, రామకృష్ణయ్య తెలిపారు. బస్టాండ్ నుంచి ప్రభుత్వ వైద్యశాల వరకు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ జిల్లా జాయింట్ సెక్రటరీ నాగరాజు, ఆర్ఎంపీలు రామసుబ్బయ్య, జి పెంచలయ్య, సిద్దవరం చంద్రమోహన్, గంగాధర్, టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె : మండల కేంద్రంలో అన్ని పార్టీల నాయకులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది రాత్రి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, యూత్ పాల్గొన్నారు.

పాతబడి.. విద్యార్థులు భయపడి..



శిథిలావస్థకు చేరిన మొటుకువాండ్లపల్లె ప్రాథమిక పాఠశాల



పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు



భవనం పైభాగంలో పెచ్చులు ఊడిన దృశ్యం



దెబ్బతిన్న కిటికీలు

పాఠశాల భవనం ప్రమాదకరంగా మారడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ పరిస్థితి సంబేపల్లె మండల పరిధి నాగిరెడ్డిగారిపల్లె పంచాయతీలోని మొటుకువాండ్లపల్లెలో నెలకొంది. ఇక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. భవనం పైభాగం పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. కిటికీలు, దోర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ముందుభాగం, గోడలు నెర్రెలు చీలాయి. వర్షం వస్తే పై కప్పు నుంచి నీరు కారుతోంది. ఈ పాఠశాలలో ప్రస్తుతం 17 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు. చాలా మంది భయంతో మానేశారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులు కూడా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని నూతన భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– సంబేపల్లె

22న మండల మీట్

పుల్లంపేట : ఈ నెల 22వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఘురాం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండలాధికారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

పుల్లంపేట : ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రఘురాం తెలిపారు. 20న రంగంపల్లి, తిప్పాయిపల్లి, 21న కొమ్మనవారిపల్లి, బావికాడపల్లి, 22న పుల్లంపేట, అనంతసముద్రం, 23న అప్పారాజుపేట, అనంతసముద్రం, 24న కొత్తపేట, వత్తలూరు గ్రామాలలో ఉచిత ఆధార్ సేవలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కావున అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల వయసు గల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న సీఐ, పోతుగుంట, యూనియన్ ప్రతినిధులు

రాజంపేట రూరల్ : పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే 67వ అవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏరియా ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్న గర్భిణులకు, బాలింతలకు, వ్యాధి గ్రస్తులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పాతబస్టాండు వైఎస్సార్ సర్కిల్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రూరల్ సీఐ రామాంజనేయులు, విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. యూనియన్ ప్రతినిధులు ఐసీ వెంకటరెడ్డి, బచోటీ భాస్కర్, యు.కల్యాణ్, మందా శివయ్య, ఎన్ ఈశ్వరయ్య, టీ సురేష్, ఓబిలేసు, నాగేంద్ర ప్రసాద్, శ్రీహరీ, వెంకటసుబ్బయ్య, బీ సునీల్, నరసింహ, పీ దుర్గయ్య, కే మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం



లక్కిరెడ్డిపల్లి : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని పీసీఎస్ఎస్ డైరెక్టర్ గడికోట చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, మేనేజర్ స్వాతి, ఎస్‌డబ్ల్యూఎస్ అల్లావలి, సాదుల్లాభాష, రెడ్డయ్య, నాగేశ్వర, అధ్యాపకులు సహదేవరెడ్డి, కళ్యాణి, శాంతయ్య, సుందరం, గంగిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నమండెం : ఏపీ హెచ్ఐవీ/ఎయిడ్స్ నిర్మూలన, నియంత్రణ మండలి, ఉమ్మడి కడప జిల్లా హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణ, నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు మీకు తెలుసా కార్యక్రమాన్ని మల్లూరులో నిర్వహించారు. స్కీమ్ జోనల్ సూపర్‌వైజర్ రమణారెడ్డి, ఎంఈఓ ఆంజనేయులునాయుడు, ప్రధానోపాధ్యాయులు రెడ్డన్న, క్లస్టర్ లింక్ వర్కర్ రామాంజులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవత సేవలు అభినందనీయం



ర్యాలీ ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి టౌన్ : మానవత సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని రాష్ట్ర రవాణ, క్రీడలు, యువజన శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మానవత సేవా సంస్థ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థలలో మానవత సంస్థ మొదటి వరసలో నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నిమ్మనపల్లె రామచంద్రారెడ్డి, మాజీ కడప అధ్యక్షులు సుబ్బరాయుడు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, రాయచోటి అధ్యక్షులు సంచుల ఖాదర్ బాషా, చైర్మన్ ఆరమాటి శివగంగిరెడ్డి, గౌరవ అధ్యక్షులు వెంకటరమణ, కేంద్ర కమిటీ సభ్యులు సహదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, మాజీ అధ్యక్షులు చింతం వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షులు గంగాధర్ నాయుడు, ట్రెజరర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకేపాటిని కలిసిన యాదవులు



ఎమ్మెల్యే ఆకేపాటికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

రాజంపేట రూరల్ : శ్రీరుక్మిణీ, శ్రీసత్యభామ సమేత శ్రీకృష్ణపరమాత్మ కల్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డిని ఆహ్వానించారు. మండల పరిధిలోని నారంరాజుపల్లి వద్దనున్న ఆకేపాటి ఎస్టేట్‌కు శనివారం యాదవ్ సంఘం ప్రతినిధులు విచ్చేశారు. నందలూరు మండలంలోని ఆరవపల్లిలో గల గీతా మందిరంలో 26వ తేదీన నిర్వహించే ఈ కల్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని వారు కోరారు. ఆహ్వానించిన వారిలో యాదవ సంఘం ప్రతినిధులు గొబ్బిళ్ల త్రినాథ్ యాదవ్, కుర్రా మణీ యాదవ్, రమణయాదవ్, భాస్కర్ యాదవ్, పీ గణ యాదవ్, అనాల మధుయాదవ్, వేణుగోపాల్ యాదవ్ తదితరులు ఉన్నారు. అదే విధంగా ఎస్ ఎర్రబల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్‌ను 19వ తేదీన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అరిగెల సౌమిత్రి తదితరులు ఉన్నారు.


మూఢ నమ్మకాలు వీడి ఆడబిడ్డలను ఆదరించండి



మాట్లాడుతున్న శిశు సంక్షేమ అధికారిణి రామలక్ష్మి

ఓబులవారిపల్లె : గ్రామీణ ప్రాంత ప్రజలు మూఢ నమ్మకాలను విడనాడి ఆడబిడ్డలను ఆదరించాలని శిశు సంక్షేమ శాఖ అధికారిణి రామలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డల కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాయని, వాటిని వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రెడ్డయ్య, ఏఓ రేవతి, ఏపీఎం ఆర్ముగం, ఆర్ఐ రామ్మోహన్, సీహెచ్‌ఓ నగేష్, జేవీ అరుణ, ఐసీడీఎస్ మండల సూపర్ వైజర్ అనుసూయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గజ్జ పూజ మహోత్సవం



మాజీ ఎమ్మెల్యే కొరముట్ల, ధ్వజారెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని రాఘవరాజపురం పంచాయతీ గంగరాజపురం దళితవాడలో శనివారం రాత్రి గజ్జ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు మరిచి పోకుండా గ్రామాలలో సంస్కృతిని పెంపొందించే విధంగా కార్యక్రమాలు ప్రజలు కలిసికట్టుగా చేయడం శుభపరిణామమని తెలిపారు. కార్యక్రమాల నిర్వహణకు 70 వేల నగదును వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో కంభం నాగేంద్రారెడ్డి, అనీల్‌రెడ్డి, ఎస్‌నాగేంద్రారెడ్డి, శివారెడ్డి, బాలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు

సిద్దవటం : మండలంలోని కనుమలోపల్లె గ్రామ సమీపంలో వెలసిన శ్రీ మందగిరి శనేశ్వరస్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు ఆలయ అర్చకులు సిద్దవటం సుబ్రమణ్యంస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

ఓబులవారిపల్లె : మంగంపేట ఏపీఎండీసీ తవ్వకాల కాంట్రాక్టర్, త్రివేణి ఎర్త్ మూవర్స్‌లో పని చేస్తూ అనంతరాజుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బత్తల సిద్దేశ్వరకు శనివారం ఏఐటీయూసీ కార్మిక సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అన్నమయ్య జిల్లా, ఏఐటీయూసీ అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ మాట్లాడుతూ యాజమాన్యం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి ఎర్త్ మూవర్స్ హెచ్ఆర్ ప్రతినిధులు, ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరు మురళీ, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందించండి

లక్కిరెడ్డిపల్లి : గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందించాలని సీడీపీఓ పద్మావతి పేర్కొన్నారు. శనివారం రవీంద్రనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. భేటీ పడావో, భేటీ భచావో కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు దాద్‌బీ, తులసమ్మ, హైమావతి, అంగన్‌వాడీ కార్యకర్త రుక్మిణీ తదితరులు పాల్గొన్నారు.